News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :24 | ఖమ్మం | ఆదివారం,మార్చి 10, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

పోరీక బలరాం నాయక్ ని మరోసారి ఎం.పీ గా గెలిపించుకోవాలి...

సీ కే న్యూస్ : మహబూబాబాద్ పార్లమెంట్ ఎం పి అభ్యర్థిగా బలరాం నాయక్ ని ప్రకటించడం పట్ల భద్రాచల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఎం పి అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ ని ఎంపిక చేయడం పట్ల భద్రాచల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నరు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గిరిజన ముద్దుబిడ్డ పోరిక బలరాం నాయక్ ని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందకరమైన విషయం అని బలరాం నాయక్ ఎంపీ గా, కేంద్ర మంత్రిగా పార్లమెంట్లో భద్రాచల ప్రాంత సమస్యలను వివరించి, ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు

వివరాలు 2లో..

హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ విధిస్తాం

బైరామల్ గూడ రెండవ ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్

మెట్రో విస్తరణకు కొంతమంది అడ్డుపడుతున్నారు

- ఎల్బీ నగర్ వస్తే నా గుండె వేగం పెరుగుతుంది: బైరామల్‌గూడ ఫ్లైఓవర్ ప్రారంభం సందర్భంగా రేవంత్ రెడ్డి
- తన స్నేహితులు, బంధువులు, జిల్లా ప్రజలు ఎక్కువగా ఎల్బీ నగర్ ప్రాంతంలోనే ఉన్నారన్న ముఖ్యమంత్రి
- నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును కూడా విస్తరిస్తామని హామీ
- శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో సేవలు అందిస్తామన్న రేవంత్ రెడ్డి

సీకే న్యూస్ హైదరాబాద్ : ఎస్ఆర్డీపీలో భాగంగా ఎల్ బీ నగర్ ఏరియాలో నిర్మించిన ప్రాజెక్టులకు రూ.448 కోట్లు, భూసేకరణ రూ.210 కోట్లు మొత్తం రూ.658 కోట్ల ఖర్చుతో నాలుగు జంక్షన్లలో మల్టీలెవల్ గ్రేడ్ సెపరేటర్ల నిర్మాణం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రూ.148.05 కోట్లతో బైరామల్ గూడ జంక్షన్ నిర్మించిన 2వ ఫ్లైఓవర్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (శనివారం) సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, పలువురు కాంగ్రెస్ నేతలతోపాటుగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, సిటీ కమిషనర్ రోనాల్డ్ రాస్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ కు ORR కట్టింది, మంచి నీటి సౌకర్యం కల్పించింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు దూరం చేసేందుకు మా ప్రభుత్వ కృషి చేస్తుందని తెలిపారు. ఇటీవలనే అల్వాల్ లో ఎలివేటెడ్ కారిడార్ కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. రాబోయే కాలంలో దీర్ఘకాలిక అవసరాలు దృష్టి లో పెట్టుకొని హైదరాబాద్ నలువైపులా అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ తోపాటు ఇతర జిల్లాలను కూడా అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు.

ఎల్బీ నగర్‌కు వస్తే తన గుండె వేగం పెరుగుతుందని... తన స్నేహితులు, బంధువులు, జిల్లా ప్రజలు ఎక్కువగా ఈ ప్రాంతంలోనే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఎస్ఆర్డీపీలో భాగంగా సాగర్ రోడ్డు కూడలిలో నిర్మించిన బైరామల్‌గూడ ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019 ఎంపీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు తనకు 30వేల మెజార్టీ ఇచ్చారన్నారు. నగర ప్రజల అవసరాలు తీర్చేలా మెట్రో రైలును కూడా విస్తరిస్తామన్నారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో సేవలు అందిస్తామన్నారు.

ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని తెలిపారు. రాజేంద్రనగర్‌లో హైకోర్టు

వివరాలు 2లో..

ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడి
- కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడనుందని వెల్లడి

వివరాలు 2లో..

పార్లమెంట్ ఎన్నికల తరువాత ఆమెరికాకు కేసీఆర్ కుటుంబం జంప్

సీకే న్యూస్ హైదరాబాద్ :: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలవకపోతే కేసీఆర్ కుటుంబం అమెరికాకు పారిపోతుందని కరీంనగర్ బీజేపీ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో ప్రకటించే దమ్ము ఆ పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. ప్రధాని అభ్యర్థి లేని ఆ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. గంగాధరలో జరుగతున్న ప్రజాహిత

వివరాలు 2లో..

త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి రైతుబంధు ఇస్తాం

- కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని వెల్లడి
- ప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామన్న మల్లు భట్టి
- త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామని స్పష్టీకరణ
- వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామన్న మల్లు భట్టి
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

మోదీ గ్యారంటీకి ఈశాన్యమే సాక్షి

అరుణాచల్, అసోం పర్యటనలో మోదీ

అరుణాచల్‌లో బృహత్తర సెలా టన్నెల్, రూ. 55వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం

సీకే న్యూస్ హైదరాబాద్ : ఈశాన్య భారతంలో తాము ఐదేళ్లలో సాధించిన అభివృద్ధిని, కాంగ్రెసకు చేయడానికి ఇరవై ఏళ్లు పట్టేదని ప్రధాని మోదీ అన్నారు. ఈశాన్యంలోని పలు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో శనివారం మోదీ పాల్గొన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో రూ. 55,600 కోట్లు విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను

వివరాలు 2లో..

జగన్ మళ్లీ వస్తే హోదా రాదు!

- ఇప్పటికే పాతికేళ్లు వెనకబడ్డాం
- సీఎం మద్యం వ్యాపారం చేస్తున్నారు
- ఎన్నికల్లో ఎవరు డబ్బులిచ్చినా తీసుకోండి
- అదంతా మాఫియాలతో సంపాదించినదే
- పీసీసీ అధ్యక్షురాలు షర్మిల వ్యాఖ్యలు
- 'ఇందిరమ్మ అభయం' పథకానికి శ్రీకారం
- కొండపల్లిలో పేదల ఇళ్లలోకి వెళ్లి పరామర్శ

వివరాలు 2లో..

మళ్లీ ఎన్డీయేలో చేరడం సంతోషం కలిగిస్తోంది

- ఏపీలో చేయి కలిపిన టీడీపీ-జనసేన, బీజేపీ
- బీజేపీ, జనసేన పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న చంద్రబాబు
- కూటమితో స్వర్ణయుగం వస్తుందని స్పష్టీకరణ

వివరాలు 2లో..

పోరీక బలరాం నాయక్ ని మరోసారి ఎం.పీ గా గెలిపించుకోవాలి...

- మొదటి పేజి తరువాయి

బలరాం నాయక్ కి దక్కుతుందని......

భద్రాచలం నియోజకవర్గం లో ప్రతి సమస్యపై అవగాహన కలిగిన వ్యక్తి బలరాం నాయక్ ని మరోసారి ఎంపీ అభ్యర్థిగా గెలిపించు కోవాల్సిన అవసరం చాలా ఉందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రజలు ముందుకు వస్తున్న బలరాం నాయక్ ని గెలిపించు కోవాల్సిన బాధ్యత భద్రాచల నియోజకవర్గ ప్రజల పై ఉందని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్,బత్తుల తిరుపతయ్య, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాస మల్ల రాము, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, భూక్యా రంగ, భూక్యా వీరబాబు, మినీ హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి జిందా, దొడ్డిపట్ల కోటేష్,సిద్ధి గణేష్, పాలమూరు బసవ రాజు,రాగం సుధాకర్, చింతిరేల అరుణ్ రాజ్,కాపుల యేసు,తెల్లం నరేష్,అలీం, మాగాపు రాజు, కోల్లపూడి వరుణ్, సాంబశివరావు మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత,కట్ట కళ్యాణి, తుమ్మల రాణి, ఒంపోలు దేవకి,మద్దేటి జయ, గౌరీ, సోంపాక నీరజ, ముంతాజ్, దుమ్ము గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక అబ్బులు, పిలక వెంకటరమణారెడ్డి, కుంజ శ్రీను, కోడి చంటి, వెంకట నరసయ్య, తోట మల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ ఎన్డీయేలో చేరడం సంతోషం కలిగిస్తోంది

టీడీపీ–జనసేన–బీజేపీ పొత్తుపై ఉమ్మడి ప్రకటన వెలువడిన అనంతరం చంద్రబాబు స్పందించారు. మళ్లీ ఎన్డీయేలో చేరడం సంతోషం కలిగిస్తోందని తెలిపారు. ఏపీకి, దేశానికి సేవ చేసేందుకే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల పొత్తు అని స్పష్టం చేశారు. ఏపీలో బీజేపీ, జనసేనతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలికేందుకు ఎదురుచూస్తున్నామని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ కూటమి ప్రజాశ్రేయస్సుకు స్వర్ణయుగం తెస్తుందనే నమ్మకం ఉందని స్పష్టం చేశారు. చారిత్రాత్మకమైన ఈ కూటమిని ఆశీర్వదిస్తారనే విశ్వాసం తనకుందని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందని చంద్రబాబు వివరించారు.

మోదీ గ్యారంటీకి ఈశాన్యమే సాక్షి

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రారంభించారు. బృహత్తర సెలా టన్నెల్‌ను ఈటానగర్‌లో జరిగిన కార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. వికసిత్ భారత్– వికసిత్ ఈశాన్యం' పేరిట ఈ కార్యక్రమాలు చేపట్టారు. అసోంలోని గోలాఘాట్‌లోని కజిరంగ జాతీయ పార్కును సందర్శించారు. జోర్హాట్‌లో జరిగిన కార్యక్రమంలో అసోం జాతి యుద్ధవీరుడు కమాండర్ లచిత్ బర్ఫుకాన్ 125 అడుగుల విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. వాణిజ్య పర్యాటకంలో భారత్‌కూ, దక్షిణాసియా, మధ్య అసియాలకూ మధ్య ఈశాన్యం గొప్ప అనుసంధానకర్తగా అవతరించనున్నదని మోదీ అన్నారు. మోదీ గ్యారంటీల అమలు ఏ స్థాయిలో ఉంటుందనేది అరుణాచల్ ప్రదేశ్ సహా ఈశాన్యంలోని ఏ రాష్ట్రాన్నయినా సందర్శించి తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈశాన్యంలో కనిపిస్తున్న ప్రగతి ఎన్డీయే ప్రభుత్వాల్లో జరిగిందేనన్నారు. “సెలా టన్నెల్ కోసం నేను 2019లో శంకుస్థాపన చేసినప్పుడు, చాలామంది దానిని ఒక ఎన్నికల గిమ్మిక్కుగా భావించారు. కానీ, ఐదేళ్లలో ఆ టన్నెల్‌ను పూర్తిచేసి మోదీ గ్యారంటీల అమలు ఎలా ఉంటుందో చూపించాం” అని మోదీ అన్నారు. కాగా, అసోం యుద్ధవీరుడు లచిత్ స్మృత్యర్థం జోర్హాట్‌లో తలపెట్టిన లచిత్ బర్ఫుకాన్ మైదాన్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టుకు 2022లో అప్పటి రాష్ట్రపతి కోవింద్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే 125 అడుగుల లచిత్ విగ్రహాన్ని మోదీ శనివారం ఆవిష్కరించారు.

‘కజీరంగా’లో మోదీ సఫారీ

అసోం రాష్ట్రంలోని కజిరంగా నేషనల్ పార్క్, టైగర్ రిజర్వులను ప్రధాని మోదీ శనివారం సందర్శించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన ప్రాంతాన్ని ఆయన సందర్శించడం ఇదే తొలిసారి. రెండు గంటల సుదీర్ఘ పర్యటనలో ఏనుగు, జీపు సఫారీలను మోదీ ఆస్వాదించారు. ఇక్కడి కొహోరా రేంజ్‌లో ఉన్న మిహిముఖ్ ప్రాంతంలో ఆయన మొదట ఏనుగు సఫారీ చేశారు. అటవీ ప్రాంతంలో సంచరించడానికి అనువైన దుస్తులు (జాకెట్, టోపీ) ధరించిన ప్రధాని...నిపుణుడైన మావటి పర్యవేక్షణలో ప్రద్యుమ్న అనే ఏనుగుపై విహరించారు. మరో 16 ఏనుగుల పరివారం ఆయన్ను అనుసరించింది. ఈ సందర్భంగా లఖిమై, ప్రద్యుమ్న, ఫూల్‌మై ఏనుగులకు ఆయన స్వయంగా చెరుకు గడలు తినిపించారు. అనంతరం జీపు సఫారీ చేసిన మోదీ.. దఫ్లాంగ్ వాచ్‌టవర్ వద్ద కాసేపు ఆగి, అభయారణ్యంలోని దృశ్యాలను వీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ మహిళా ఫారెస్టు గార్డుల బృందం ‘వన దుర్గా’ సభ్యులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. వన దుర్గా బృందం అంకితభావాన్ని ఆయన కొనియాడారు.

జగన్ మళ్లీ వస్తే హెూదా రాదు!

విజయవాడ/ఇబ్రహీంపట్నం,: “తెలంగాణ రాజధాని హైదరాబాద్. కర్ణాటక రాజధాని బెంగళూరు. తమిళనాడు రాజధాని చెన్నై. ఇవన్నీ శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం రాజధాని లేదు. అభివృద్ధి లేదు. ఈ పదేళ్లలో మన రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కిపోయింది” అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే రాష్ట్రానికి ఇక ప్రత్యేక హెూదా రాదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో ‘ఇందిరమ్మ అభయం’ పథకానికి సంబంధించిన యాప్‌ను శనివారం ఆవిష్కరించారు. పేద కుటుంబాల మహిళలతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ.. కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ ఏపీకి ఇచ్చిన ఏ హామీనీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ప్రత్యేక హెూదాను ఇవ్వకపోగా, రాజధాని నిర్మాణం చేయలేదని మండిపడ్డారు. హెూదా వస్తే పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పారిశ్రామికవేత్తలు పరుగులు తీస్తారన్నారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో కాంగ్రెసకు మాత్రమే చిత్తశుద్ధి ఉందన్నారు. దివంగత వైఎస్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అటకెక్కించారని విమర్శించారు. పిల్లలను ఉన్నత విద్యకు పంపాలంటే తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. బీజేపీ రాష్ట్రానికి ఎలాంటి సాయం చేయకపోయినా జగన్, చంద్రబాబు ఆ పార్టీకి ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ఆలోచించి ఓటేయాలి!

ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ప్రజల చేతుల్లో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించేటప్పుడు ఆలోచించాలని షర్మిల సూచించారు. వైసీపీ, టీడీపీ పెద్దపెద్ద మూటలు తీసుకుని వస్తాయని, ఎవరు ఎంత డబ్బులు ఇచ్చినా తీసుకోవాలన్నారు. ఆ డబ్బంతా ప్రజలదేనని, మాఫియాల ద్వారా పోగేసిందేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అందుకే ఇందిరమ్మ అభయం

పేదలకు అండగా ఉండడానికి కాంగ్రెస్ ‘ఇందిరమ్మ అభయం’ కార్యక్రమాన్ని రూపొందించిందని షర్మిల పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రతి నెల 1నే రూ.5 వేలు చొప్పున అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ప్రసుతం పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్, బస్సు చార్జీలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి రాష్ట్రంలో మద్యం ధరలూ పెరిగాయని ఎద్దేవా చేశారు. అందుకోసమే పురుషుల పేరు మీద కాకుండా మహిళల పేరు మీద ఈ నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకం అమల్లోకి వస్తుందన్నారు.

హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ విధిస్తాం

- మొదటి పేజి తరువాయి

నిర్మిస్తామని, అక్కడి వరకు మెట్రో రైలు పొడిగింపు ఉంటుందన్నారు. రూ.50వేల కోట్లతో మూసీనదిని ఆధునీకీకరిస్తామన్నారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు.

జాగ్రత్తగా ఉండండి... హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ విధిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శనివారం బైరామల్‌గూడ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ... తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. నిన్న చాంద్రాయణగుట్టలో తాను, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కలిసి మెట్రో విస్తరణకు పునాదిరాయి వేశామని గుర్తు చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ లేఖ కూడా పంపించిందన్నారు. పునాదిరాయి వేసి సంతోషంగా అభివృద్ధి చేద్దామనుకుంటే ఒకాయన కాళ్లలో కట్టె పెట్టినట్లుగా... ఇప్పుడు ఆ ప్రాజెక్టును ఆపాలని చెప్పారని తెలిసిందని మండిపడ్డారు. మీకు చేయడానికి చేతకాకపోతే... మేం చేసినప్పుడు కనీసం కాళ్లలో కట్టె పెట్టవద్దని కోరారు.

‘ఇది అధికారిక కార్యక్రమం కాబట్టి ఎక్కువ వివరాలు చెప్పడం లేదు. కానీ హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు అడ్డుపడుతున్న వారికి ఈ వేదిక మీదుగా హెచ్చరిక జారీ చేస్తున్నాను... హైదరాబాద్ నగరం అభివృద్ధికి మీరు అడ్డుపడి... కేంద్ర ప్రభుత్వాన్ని ఉసిగొల్పి.. అడ్డుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదు. ఇలాంటి పనులు చేసే వారికి హైదరాబాద్ నగర బహిష్కరణ శిక్ష విధించాల్సి వస్తుంది. మీరు జాగ్రత్తగా ఉండండి.. హైదరాబాద్ నగర అభివృద్ధికి సహకరించండి’ అని సూచించారు.

ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయన శనివారం బస్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు. 2017లో నాటి ప్రభుత్వం 16 శాతం పీఆర్సీ ఇచ్చిందని... మళ్లీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అందుకే ఈసారి 21 శాతం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై నెలకు రూ.35 కోట్లు... ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ ఆర్టీసీలోని 53 వేలకు పైగా ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. పొన్నం ఇంకా మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం అమలు చేశామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ పథకం విజయవంతంగా సాగుతోందన్నారు.

త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి రైతుబంధు ఇస్తాం

హైదరాబాద్ :రైతుబంధుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామని... త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామన్నారు. వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ పంపులకు మీటర్లు పెట్టేది లేదన్నారు.

రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామన్నారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. 12వ తేదీ నుంచి ఇందిరా క్రాంతి పేరుతో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కాళేశ్వరం, కొన్ని విద్యుత్ ప్రాజెక్టులను తాము నిరర్థక ఆస్తులుగా వదిలేయమని వెల్లడించారు. గృహలక్ష్మిపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్ ఛార్జీలు పెంచబోం

విద్యుత్ ఛార్జీలు కూడా పెంచబోమని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఇప్పుడు ఎక్కువ విద్యుత్ వినియోగం జరుగుతున్నా తాము ఇస్తున్నామన్నారు. మరింత కరెంట్ వినియోగం పెరిగినా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో 16వేల మెగావాట్ల విద్యుత్ సరఫరాకు కూడా సిద్ధమన్నారు. త్వరలో విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని తెలిపారు. విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సోలార్ విద్యుత్‌ను ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 40,33,702 జీరో బిల్లులు ఇచ్చామన్నారు.

భారత్ మమ్మల్ని క్షమించాలి

- మొదటి పేజి తరువాయి

సమావేశంలో తెలిపారు. మాల్దీవ్స్ నుంచి భారత్ సైన్యం వెళ్లిపోవాలని ఆదేశిస్తే భారత్ ఆ విషయంలో ఎలాంటి తగువు పెట్టుకోలేదని, చర్చించేందుకే ముందుకు వచ్చిందని ప్రశంసించారు. ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటన తరవాత మాల్దీవ్స్ మంత్రులు కొందరు నోరు పారేసుకున్నారు. మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి భారతీయులు బాయ్‌కాట్ మాల్దీవ్స్ అంటూ ట్రెండింగ్ హ్యాష్ ట్యాగ్ తో ట్రిప్‌ని క్యాన్సిల్ చేసుకుంటున్నారు. ఈ విషయంపై మహమ్మద్ నషీద్ మాట్లాడుతూ.. బాయ్‌కాట్ మాల్దీవ్స్ కారణంగా మా పర్యాటక రంగంపై గట్టిగానే ప్రభావం పడింది. ఇలాంటి సమయంలో భారత్‌కి రావడం కాస్త ఇబ్బందిగానే అనిపిస్తోంది. ఇలా జరిగి ఉండకూడదు. భారతీయులంతా మాల్దీవ్స్‌కి రావాలని కోరుకుంటున్నాను. మా ఆతిథ్యంలో ఎలాంటి మార్పు ఉండదని హామీ ఇస్తున్నానని చెప్పుకొచ్చారు. భారత్ పర్యటనలో భాగంగా నషీద్ ప్రధాని నరేంద్ర మోదీని కూడా కలిశారు. భారత్, మాల్దీవ్స్ మధ్య విభేదాలు కొనసాగుతున్న క్రమంలోనే విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాల్దీవ్స్ విదేశాంగ మంత్రి మూసా జమీర్‌తో ఇటీవల భేటీ అయ్యారు. ఉగాండా రాజధాని కంపాలాలో ఈ సమావేశం జరిగినట్టు జైశంకర్ వెల్లడించారు. భారత్, మాల్దీవ్స్ మధ్య ద్వైపాక్షిక బంధంపై చర్చ జరిగినట్టు వివరించారు. రెండు రోజుల పాటు జరిగే సమ్మిట్‌లో మాల్దీవ్స్‌లో భారతీయ సైనికులను ఉపసంహరించుకోవాల్సిన అంశంపైనా చర్చించినట్టు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల తరువాత ఆమెరికాకు కేసీఆర్ కుటుంబం జంప్

- మొదటి పేజి తరువాయి

యాత్రలో బండి సంజయ్ మాట్లాడారు. జీతాలివ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పైసల్లేవ్.. ఆలాంటిది 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారని బండి సంజయ్ ప్రశ్నించారు. ఎన్నికల్లో అందరికీ పథకాలంటూ చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు కొందరికే పరిమితం చేస్తుందని మండిపడ్డారు. సాగునీటిని విడుదల చేయకపోవడంవల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని.. తక్షణమే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోదీకి ఓటేయకపోతే రైతులపై రూ.15 వేల భారం పడుతుందని చెప్పారు. కాంగ్రెస్ కి ఓటేస్తే గెలిచిన ఎంపీలు పాకిస్థాన్ ,బంగ్లాదేశ్ నుంచి నిధులు తీసుకొస్తారా అని సంజయ్ ప్రశ్నించారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా

- మొదటి పేజి తరువాయి

ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో అరుణ్ గోయల్ రాజీనామా చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వారంరోజుల్లో లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించే ప్రకటిస్తారని ప్రచారం ఉన్న సమయంలో అరుణ్ గోయల్ రాజీనామా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఒక ఈసీ పోస్ట్ ఖాళీగా ఉంది. ఇప్పుడు అరుణ్ గోయల్ రాజీనామాతో రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. లోక్ సభ ఎన్నికల ముందుకు అరుణ్ గోయల్ తప్పుకోవడానికి గల కారణాలు తెలిసి రాలేదు.

సీఎం సీఎం అని అరిచిన ఓ కాపులారా...

ఏపీ మంత్రి అంబటి రాంబాబు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లపై విమర్శనాస్త్రాలు సంధించారు. సీఎం సీఎం అని అరిచిన ఓ కాపులారా... అంటూ అంబటి ఆసక్తికర ట్వీట్ చేశారు. సీఎం అంటే చీఫ్ మినిస్టరా? సీఎం అంటే సెంట్రల్ మినిస్టరా? సీఎం అంటే చంద్రబాబు మనిషా? సీఎం అంటే చీటింగ్ మనిషా? అంటూ అంబటి కాపు వర్గాన్ని ప్రశ్నించారు.అంతేకాదు, గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ఓ సభలో చేసిన వ్యాఖ్యల వీడియోను కూడా మంత్రి అంబటి రాంబాబు పోస్టు చేశారు. మోదీ వస్తే ముస్లింల మీద, క్రైస్తవుల మీదా దాడులు జరుగుతాయని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపించారు.

ప్రార్థించే పెదవుల కన్న సహాయం చేసే చేతులు మిన్న

- మీగడం పాడు తండాలో కాలి బూడిద ఐన ఇల్లు
- సర్వం కోల్పోయిన పేద రైతు
- బాధితునికి అండగా మేమున్న మంటు ముందుకొచ్చిన సహృదయులు

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 09:అకస్మాత్తుగా మంటలు లేసి ఇల్లు మొత్తం కాలిపోయి ఇంట్లో ఉన్న వస్తువులు బూడిద ఐన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది.వివరాలకు వెళితే మిగడం పాడు తండా కు చెందిన బుక్య బాబు అనే పేద రైతు కుటుంబం మొత్తం శివరాత్రి జాతరలో ఉండగా అకస్మాత్తుగా వారి ఇంట్లో మంటలు లేసి ఇంట్లో ఉన్న వస్తువులు పొలం పాస్ పుస్తకాలు బట్టలు మొత్తం కాలి బూడిదయ్యాయి.సమాచారం మేరకు ఎంపీపీ గోపాల్ నాయక్ హుటాహుటిన బాధితుడు ఇంటికి వెళ్లి జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నాడు తన వంతు సహాయంగా 10,వేలు అందజేయడంతో పాటు వారికి భరోసాగా నేనున్నానంటూ పేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని ఇట్టి విశయాన్నీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి వారికి సాయం అందేలా చూస్తానని తెలిపారు. అదేవిధంగా సంఘటనకు చలించిన పలువురు మనవత్యంతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన వారు బెల్లంకొండ నర్సింహారావు 5 వేలు బదా నాయక్ 5, వేలు ,భూక్యా చందు.3 వేలు,రామారావు 2 వేలు శ్రీను 2 వేలు మరి కొందరు గ్రామస్థులు ఒక్కొక్కరు 1000 రూపాయల చొప్పున మొత్తం 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

పులిగిల్ల గ్రామంలో శివపార్వతి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణ.

సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి గుడి చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి. గ్రామ పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు భక్తులు భగవంతుని కళ్యాణంలో పాల్గొని మొక్కులు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. గ్రామ పెద్దలు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారుఅన్ని సౌకర్యాలు సమకూర్చినారు.

ఆల్ పెన్షనర్స్ కార్యాలయములో ఉచిత కంటి పరీక్షలు.

రిటైర్డ్ పర్సన్స్ అసోసియే
భద్రాచలం డివిజన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - తెలంగాణ రాష్ట్ర

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో ది.11.03.2024 సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వరంగల్ శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి వరంగల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించ బడతాయి.

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, హెల్త్ కార్డు కలిగిన వారందరూ అర్హులే. కంటి పరీక్షల అనంతరం క్యాటరాక్టు కలిగినటువంటి వారిని అదే రోజు ఆసుపత్రి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్లి ఆపరేషన్లు నిర్వహించి ఉచితముగా మందులు భోజన వసతి సౌకర్యాలు కల్పించి తిరిగి భద్రాచలం లోనే

కాఆల్ పెన్షనర్స్ కార్యాలయములో వారి వాహనాలలో తీసుకువచ్చి దింపుతారు కావున అందరూ ఈ అవకాశమును ప్రభుత్వ పెన్షనర్లు ఉపాధ్యాయులు ఉద్యోగులు హెల్త్ కార్డు కలిగిన పోలీసు మరియు జర్నలిస్టులు ఉపయోగించ వలసినదిగా కోరుతున్నాము. అలాగే వైట్ కార్డు కలిగిన వారికి ఉచితముగానే కంటి పరీక్షలు నిర్వహిస్తారు కంటి పరీక్షలకు అందరూ అర్హులే కావున ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాల్సిందిగా ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వర రావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి.ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కోశాధికారి కె ఎస్ ఎల్ వి కోశాధికారి డి కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ. అధ్యక్షులు వై మంగయ్య. జిల్లా అధ్యక్షులు ఎంవీఎస్ నారాయణ. ఉపాధ్యక్షులు రాజబాబు. టి శివ ప్రసాదు. సుబ్బయ్య చౌదరి. గోర్సా మురళీకృష్ణ. ఎం కిషన్ రావు. చుక్కా రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

11 వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి మణుగూరు కి రాక

- ప్రజా దీవెన సభను విజయవంతం చేయండి.
- మీడియా సమావేశం లో పినపాక ఎమ్మెల్యే పాయం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,శనివారం మణుగూరు లోని హనుమాన్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొన్న పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చందా సంతోష్, కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కాటిబోయినా నాగేశ్వరరావు, ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేయడం జరిగింది 6 గ్యారంటీల్లో మరో పథకం ఐనటువంటి ఇందిరమ్మ ఇండ్లు పథకం ఈ నెల 11-03-2024 రోజున భద్రాచలంలో సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు అనంతరం మణుగూరు లోని ఐటీఐ గ్రౌండ్ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజా దీవెన సభలో పాల్గొంటారు కావున ఈ సభను జయప్రదం చేయాలనీ ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వర్లు, టౌన్ ప్రెసిడెంట్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పోరిక బలరాం నాయక్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మహబూబాబాద్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా మొదటి సారి కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్.

ఏడు లక్షల టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి అనుమతుల మంజూరు.

- సింగరేణి ఎండి ఎం బలరాం కృషి ప్రశంసనీయం.
- సింగరేణి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,సింగరేణిలో తాటి చర్ల కొత్తగనికి మరియు ఓసి గనుల్లో ఏడు లక్షల టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి పర్యావరణ అనుమతుల మంజూరు కై సింగరేణి ఎండి ఎం బలరాం కృషి ప్రశంసనీయం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సి ఎం ఓ ఏ ఐ) సింగరేణి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ హర్షం

సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ బలరాం ప్రత్యేక కృషి తో కేంద్ర మంత్రుల సహకారం తో సింగరేణి సిగలో మరో కలికితురాయిగా చేరనున్న తాటిచెర్ల-2 బ్లాక్ కొత్తగనికి మరియు మణుగూరు పీకే ఓసి కి సత్తుపల్లి జే విఆర్ ఓసీకి 7 లక్షల టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి పర్యావరణ అనుమతులు మంజూరు చేయించడం పట్ల కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సి ఎం ఓ ఏ ఐ) సింగరేణి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు, శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు, సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ బలరాం సింగరేణి సంస్థకు మంచి భవిష్యత్తును కల్పించేందుకు ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తగు ప్రాధాన్య ఇచ్చే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకు అంతర్గత పోస్టుల భర్తీకి అనునిత్యం పాటు పడుతున్నారని ఆయన సంకల్పం సింగరేణి సంస్థ భవిష్యత్తు ఆశాజనకంగా ఉండనున్నదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మంచి సంబంధాలను కలిగి ఉండటమే కాకుండా సింగరేణి ఉద్యోగుల కష్టసుఖాలను తెలుసుకు నేందుకు వివిధ గనులు డిపార్ట్మెంట్లను సందర్శించడమే కాకుండా కార్మికులు వారి కుటుంబాలతో నేరుగా వారితో కలిసిపోయి వారి కష్టసుఖాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడంతో పాటు కార్మిక సంఘాల తో కూడా చక్కని పారిశ్రామిక సంబంధాలు పెంపొందిం చేందుకు కృషి చేయటం అభినందనీయమని అన్నారు, ఇటీవల సింగరేణి భవన్ లో అధికారుల సంఘంతో (సి ఎం ఓ ఏ ఐ)జరిగిన సమీక్ష సమావేశంలో సింగరేణి భవిష్యత్తుకు ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి అనేక అంశాలపై ఆయన తమతో మనస్ఫూర్తిగా చర్చించారని అధికారుల సంఘంగా అట్టి చర్చలు తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చాయని ఆయన ఈ సందర్భంగా ఎండికి కృతజ్ఞతలు తెలపడంతోపాట బలరాం సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు, పీకే ఓ సి విస్తరణకు నూతనంగా మరో 7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి పర్యావరణ అనుమతులు సకాలంలో లభించడంతో మణుగూరు మనుగడ పై ఉన్న అనుమానాలు కూడా నివృత్తి చేయబడ్డాయని పీకే ఓ సి ప్రాజెక్ట్ అధికారిగా కూడా ఆయన ఆనందం వ్యక్తం చేశారు, ఇట్టి సత్కార్యాన్ని ప్రోత్సహించిన ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈనెల 11వ తేదీ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మణుగూరు పర్యటన నేపథ్యంలో ఈ వార్త తనకు ఈ ప్రాంత ఉద్యోగులకు ప్రజలకు కూడా ఎంతో సంతోషాన్ని కలిగించే అంశంగా ఆయన అభివర్ణించారు.

లక్ష్మీ నరసింహా స్వామికి నిత్య కళ్యాణం గరుడసేవ నిర్వహణ

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 09:లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం స్వామి వారికి నిత్య కళ్యాణం మరియు గరుడ సేవ దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో శ్రవణ్ కుమార్ సాయిస్పందన దంపతులు పాల్గొన్నారు.

గోకారం గ్రామంలోఘనంగా మహిళా మత్స్య పారిశ్రామిక సహకార ముదిరాజ్(పెద్దమ్మ తల్లి) ఎన్నికలు.....

సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో మహిళా మత్స్య పారిశ్రామిక సహకార ముదిరాజ్ ఎన్నికలు శ్రీ పెద్దమ్మ తల్లి పాలకమండలి ఎన్నికలు జరిగాయి నూతన అధ్యక్షురాలుగా శ్రీమతి నూకల స్వాతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ఊరిలో రెండు సంఘాలు చాలా అరుదు మనకోసం నిరంతరంగా శ్రమించి కష్టపడి మహిళా మత్స్య కార్మిక సంఘం రావడానికి కృషి చేసినటువంటి నూతి చలపతి ముదిరాజ్ గారికి ఎంతైనా మనమందరం రుణపడి ఉన్నాము అతనికి నూతన పాలకవర్గం తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు అని అన్నారు. ఉపాధ్యక్షురాలు, శ్రీమతి బుంగపట్ల నాగమణి కార్యదర్శి, నూకల కావ్య సభ్యులు.. కట్ట ప్రమీల, రొయ్యల కావ్య, మెడగొని మారమ్మ, రొయ్యల అంజమ్మ, కట్ట లావణ్య
కట్టా అండలు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

పాశమైలారం లోని కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు, రాష్ట్ర మరత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ , శ్రీధర్ బాబు , కొండ సురేఖ

PASHAMYLARAM COMMON INFRASTRUCTURE PRIVATE LIMITED
&
Re SUSTAINABILITY LIMITED

సీకే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం/సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో 104.24 కోట్ల రూపాయల తో నిర్మించిన (%ఔశీఎఎశీఅ వటటశ్రీబవత్ తీమ్ఎవత్ జూశ్రీఖత్%) వ్యర్థ జలాల శుద్ధి కర్మాగారాన్ ను రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ గారు, శ్రీధర్ బాబు గారు, కొండా సురేఖ గారు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గార్లు ప్రారంభించారు.

పాశమైలారం పారిశ్రామికవాడ లో అగ్ని ప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన 3 ఫైర్ స్టేషన్ లను ప్రభుత్వ ఆధీనంలో చేసుకొని అదనపు స్టాఫ్ ను నియమించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పారిశ్రామికవేత్తలు చేసిన సూచనల మేరకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు సానుకూలంగా స్పందించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మరియు వివిధ పరిశ్రమల సహకారంతో %ూూూ% భాగస్వామ్యంతో నిర్మాణం.

కాలుష్య నియంత్రణ మండలితో ఒప్పందం కుదుర్చుకున్న రాంకీ ప్రైవేట్ సంస్థ.

ఫార్మా, కెమికల్ రసాయనాలు తయారు చేసే సుమారు 60 రసాయన పరిశ్రమలకు రక్షణగా ఉంటుందన్నారు.

సికె న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులు
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 09:ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పాత్రికేయులని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హుజూర్నగర్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశం అనంతరం సికె న్యూస్ క్యాలెండర్ ను ఎంపిపి గూడెపు శ్రీను సీనియర్ జర్నలిస్ట్ యలక సైదులు గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో సికె న్యూస్ జిల్లా ప్రతినిధి వస్కుల రామయ్య జర్నలిస్ట్ మాలోతు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల భద్రాచలం నూతన భవన నిర్మాణానికి భారీ వితరణ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాజీ తానా అధ్యక్షులు ప్రముఖ ఎన్నారై ఈ కళాశాల యందు పూర్వ విద్యార్థి అయినటువంటి తాళ్లూరి జయ శేఖర్ మరియు స్థానిక శాసనసభ్యులు తెల్ల%శీ% వెంకటరావు కళాశాల అభివృద్ధి మాజీ చైర్మన్ అడుసుమిల్లి జగదీష్ కమిటీ సభ్యులు చావా లక్ష్మీనారాయణ భద్రాద్రి కళాభారతి కోఆర్డినేటర్ అల్లం నాగేశ్వరరావు మరియు తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరి పల్లి వంశీ భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాలలో తమకు ఉన్న అనుభూతులు సిబ్బందితో పంచుకొని ఈ కళాశాల అభివృద్ధికి కావలసిన సౌకర్యాలను కల్పించుటకు తమ వంతు బాధ్యతగా ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి మరియు సిబ్బందితో చర్చించి స్థానిక శాసనసభ్యులు తెల్ల%శీ% వెంకటరావు నూతన భవన నిర్మాణం కొరకు 50 లక్షలు (అక్షరాల 50 లక్షల రూపాయలు) మంజూరు చేయగా దానికి అనుబంధంగా ఈ కళాశాల పూర్వ విద్యార్థి అయినా డాక్టర్ జయ శేఖర్ తాళ్లూరి ట్రస్టు ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరుకు అనుమతి తెలిపినారు. ఈ కళాశాల అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయించి నందుకు శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి మరియు తాళ్లూరి జయ శేఖర్ కి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి మరియు అధ్యాపకులు కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసినారు.

త్రివేణి పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనీ వారు నిర్వహించిన సైన్స్ పోటీలలో భద్రాచలం త్రివేణి పాఠశాలకి చెందిన 8వ తరగతి పి. పూజా ప్రవంతి మరియు వి. నిహారిక లకు ద్వితీయ బహుమతి అదేవిధంగా పి శ్రీ సాయి వేద వైష్ణవి మరియు బి తపస్విని తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మూడవ బహుమతి రావడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జంగాల మంజుల మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ విధంగా ఈ వార్షిక సంవత్సరంలో ఎన్నో పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హులైనరని దీనికి సహకరించిన తల్లిదండ్రులకి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ విద్యార్థిని విద్యార్థులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలోనే జరిగే పోటీలలోనే కాకుండా జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యాన్ని మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు ,వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి ,అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి విద్యార్థులను అభినందించారు

అమరవీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బి.సి వాటా సాధిద్దాం...

- 9వ రోజు భువనగిరి చేరుకున్న బి.సి మహా పాదయాత్ర..
- బెల్లి లలితక్కకు నివాళి అర్పించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ నాయకులు..

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09:సకల సామాజిక రంగాల్లో మేమంతమందిమో మాకంత వాటా ఉద్యమంలో బాగంగా చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బి.సి మహా పాదయాత్ర బృందం 9వ రోజు శనివారం భువనగిరి జిల్లా కేంద్రం చేరుకుంది.జాక్ నాయకులు సాయిని నరేందర్,మేకపోతుల నరేందర్, బత్తుల సిద్దేశ్వర్, ఎర్ర శ్రీహరి, కొంగ నరహరి స్థానిక నాయకులు భువనగిరి శ్రీనివాస్ నేతతో కలిసి బెల్లి లలితక్క సమాధి వద్దకు వెళ్ళి ఆమెకు నివాళి అర్పించారు.భువనగిరి సెంటర్ లోని మహాత్మా జ్యోతరావు పూలే విగ్రహం, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి మాట్లాడారు.సమాజ నిర్మాణం కోసం, తెలంగాణ సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన బి.సి లంటే నేడు ఎవరికి లెక్క లేదని,గత 70 ఏండ్లుగా జనగణన కోసం, సమాన అవకాశాల కోసం బి.సి లు ఎన్నో పోరాటాలు చేస్తున్నా భారతదేశ పాలకులు పట్టించుకోవడం లేదని వారు అన్నారు. బెల్లి లలితక్క, మారోజు వీరన్న,శ్రీకాంతాచారి, సిరిపురం యాదయ్య నేత.సాంబశివుడు,మహాత్మా జ్యోతిరావు పూలే లాంటి వీరుల స్ఫూర్తితో ఉద్యమించి చట్టసభల్లో బి.సి వాటా సాధిస్తామని అన్నారు.చట్టసభల్లో వాటా సాధన కోసం 162 కిలోమీటర్ల దూరం పాదయాత్ర పూర్తి చేసి భువనగిరి చేరుకున్నామని, చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం ప్రజాస్వామ్యంలో అత్యున్నత పోరాట రూపమైన పాదయాత్రను ఎంచుకున్నామని అన్నారు.మొదటి దఫా పాదయాత్ర మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్ పల్లి గ్రామం వీరుడు

పండుగ సాయన్న ముదిరాజ్ ప్రారంభమై కొండా లక్ష్మణ్ బాపూజీ,బెల్లి లలితక్క,శ్రీకాంతచారి,మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మల ప్రాంతాలను సందర్శిస్తూ మహా వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఖిలాషాపూర్ లో ఈనెల 20 న ముగుస్తుందని వారు తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశ రాజధాని ఢిల్లీ వరకు బి.సి దండయాత్ర కొనసాగుతుందని అన్నారు.గత తొమ్మిది రోజులుగా ఎండలను కూడా లెక్కచేయకుండా మహిళలు సైతం ఈ పాదయాత్రలో కొనసాగడం గొప్ప విషయం. చట్టసభల్లో బి.సి వాటా కోసం జరిగే ఈ పాదయాత్రలో మేధావులు,బుద్ధిజీవులు,మహిళలు,విద్యార్థులు,యువత, కార్మికులు,కర్షకులు పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐఒబిసి వైస్ చైర్మన్లు పటేల్ వనజ, వెలుగు వనిత, నాయకులు బిక్షపతి, సింగారపు అరుణ, విమల, విశ్వపథి, చెన్న శ్రావణ్ కుమార్, రామ్ ప్రసాద్, ఎర్రమల్ల శ్రీను, బుచ్చిబాబు, బాలస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, అజయ్ పటేల్, సుదర్శన్, తదితరలు పాదయాత్ర బృందంలో ఉన్నారు.

భారత విప్లవ పంథా లో పురోగమించిన కామ్రేడ్ రవన్న..

ఆలేరు లో కామ్రేడ్ రవన్న 8వ వర్ధంతి..
ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్...

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09:భారత విప్లవ ప్రజా యుద్ధ పంథా లో సుదీర్ఘ కాలం కొనసాగిన కామ్రేడ్ రవన్న(రాయల సుభాష్ చంద్రబోస్)నలభై సంవత్సరాలు అజ్ఞాతవాసంలో ఉండి,పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన మహోన్నతమైన విప్లవ కమ్యూనిస్టు అని,కామ్రేడ్ రవన్న నమ్మి,ఆచరించి ముందుకు సాగిన దీర్ఘ కాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథా లో పురగమించినపుడే కామ్రేడ్ రవన్న ఆశయాన్ని సాధించగలమని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.మార్చ్ 9 న కామ్రేడ్ రవన్న 8 వ,వర్ధంతి,ఆలేరు సీ పీ ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగింది.కామ్రేడ్ రవన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,పటిష్టమైన విప్లవ నిర్మాణం,నిరంతర అధ్యయనం,విప్లవం పట్ల అచంచల విశ్వాసం కలిగి ఉండాలని అపుడే ప్రజల్లో కలిసి వారి దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం,పాలక వర్గాలు కొన సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాడే చైతన్యం ను పొందగలమని కామ్రేడ్ రవన్న పార్టీ శ్రేణులకు,నాయకులకు నిత్యం అవగాహన కల్పించాడని అన్నారు.

దశాబ్దాలుగా రహస్య జీవితంలో కామ్రేడ్ రవన్న అనేక నిర్భందాలను,దాడులను సమర్థవంతంగా ఎదుర్కొని,అజ్ఞాత జీవితం గడుపుతున్న అనేక మంది దళ నాయకులకు,సభ్యులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ప్రజలకు ముఖ్యంగా ఆదివాసీ, గిరిజన, అటవీ ప్రాంతాల్లో ఉండే ప్రజల పట్ల,వారి కోసం పోరాడే తత్వం గురించి,ప్రజల కోసం ఆలోచించే విధానం,రాజకీయ చైతన్యం తదితర అనేక విషయాల పై ఒక టీచర్ గా,విప్లవ ప్రజా నాయకునిగా రాజకీయ పాఠాలు నేర్పాడని అన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ బీ జే పీ ప్రభుత్వం ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించడం విధానంగా ఎంచుకున్నదని ఫలితంగా,ప్రజలు అనేక ఇక్కట్లకు,బాధలకు గురయ్యారని అన్నారు.దేశ సంపద ప్రజలకు చెందకుండా,ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల అధీనంలో ఉండకుండా,వాటన్నింటినీ బడా కార్పోరేట్ సంస్థలకు,అంబానీ, సోదరులకు కట్టబెడుతున్నాడని ఆరోపించారు.ఢిల్లీలో రైతులు గత నాలుగు సంవత్సరాల క్రితం మోడీ తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంవత్సరానికి పైగా పోరాడితే,దిగి వచ్చిన మోడీ, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నానని చెప్పాడని,ఆ సందర్భంగా రైతుల పంటలకు కనీస మద్దతు ధరను చట్టం చేస్తామని హామీ ఇచ్చాడని,కానీ ఆ హామీని నేటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడమే కాకుండా,నెల రోజులుగా ఢిల్లీ లో రైతులు మోడీ ఇచ్చిన కనీస మద్దతు ధరలకు సంబందించిన హామీని నిలబెట్టుకోవాలని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతుంటే ఒక యువ రైతు ను మోడీ ప్రభుత్వం పొట్టనపెట్టు కున్నదని,రైతు ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి క్రూరంగా అణిచి వేయడానికి పూనుకుంటుందని,టియర్ గ్యాస్,భాష్ప వాయువ,ఇనుప కంచెలు నాటి అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. మోడీ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చ్ 14 న, సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం) ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీ రాంలీలా మైదానంలో మహా పంచాయత్ ను నిర్వహిస్తున్నారని,అదే రోజు తెలంగాణ రాష్ట్రం లో కూడా జిల్లా,డివిజన్,హైదరాబాద్ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు అన్ని రైతు, కార్మిక సంఘాలు చేపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి, ఇక్కిరి కుమార్,చిర బోయిన కొమురయ్య,వగ్గు మల్లయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, పాకాల నరేష్,తమ్ముడి రమేష్,కుండే బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

"చట్టాలపై పౌర సమాజం అవగాహన కలిగి ఉండాలి"

- మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్.
- "సిటిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు బలోపేతం చేయాలి"
- బట్టు రామచంద్రయ్య

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09:ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం మరియు ఎస్సీ, ఎస్టీ ల ప్రత్యేక ప్రగతి నిధి చట్టం పట్ల పౌర సమాజం పూర్తి అవగాహన కలిగిఉండాలని భువనగిరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిటిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజనుల రక్షణ చట్టాలు మరియు సంక్షేమ, అభివృద్ధి చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరగవలసిన అవసరం ఉన్నదన్నారు.దేశవ్యాప్తంగా ప్రజలను సంఘటిత పరిచి చైతన్యం చేయవలసిన భాధ్యత పౌర సమాజంపై ఉన్నదన్నారు.

ఇందుకోసం కృషి చేస్తున్న దళిత సంఘాలకు అభినందనలు తెలిపారు.బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ..జిల్లాలో సిటీజన్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆవిర్భావం జరగడం నూతన కమిటీ ఎన్నుకోవడం మంచి పరిణామమని ఈకమిటీలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని అంతేకాకుండా కమిటీల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి %ఐదీూఖ% (డి బి ఎస్ యూ) జిల్లా కార్యదర్శి సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా దళిత గిరిజన విశ్రాంత ఉద్యోగులు, అద్వకేట్ లు, జర్నలిస్టులు,దళిత గిరిజన నాయకులు పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులుగా బట్టు రామ చంద్రయ్య,బర్రె జహంగీర్,దొనకొండ రాములు,

కన్వీనర్ గా దర్లాయి నర్సింగరావు,కో ఆర్డినేటర్ గా బండారు రవివర్ధన్,కో కన్వీనర్లు గా కలకుంట్ల జయ,జి. శంకర్, బూడిద శ్రీహరి సభ్యులుగా హీరాలాల్, భాస్కర్ నాయక్, అన్నంపట్ల కృష్ణ, వద్దిగల దాసు, కె. లలిత,బర్రె నగేష్, కృష్ణ, స్వామి, తదితరులను ఎన్నుకున్నారు.

నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి....

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుకి ఏఎంసి కాలనీలో నివసిస్తున్న ఎస్సీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించగలరని వినతి పత్రాన్ని అందించారు. గత 20 సంవత్సరాలుగా ఏఎంసీ కాలనీలో ఎస్సీ బీసీ మైనార్టీ నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో జీవిస్తున్నారని, రెక్కాడితే గాని డొక్కాడని దుర్భర జీవితం కడుపుతున్న పేద ప్రజలకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకుంటదని ఆశపడ్డ నిరుపేదలకు నిరాశ మిగిల్చిందని, ప్రస్తుత ప్రభుత్వం పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం తమరి ద్వారా వస్తుందని నమ్మకంతో విన్నవించడం జరుగుతుందని అన్నారు. పేదల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఏఎంసి కాలనీలో 20 ఇండ్లుగా అద్దె ఇళ్లల్లో నివసిస్తున్న ఎస్సీ ,బీసీ మైనార్టీ కులాల పేదలకు అండగా ఉండి ఆదుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగమణి, బర్ల భవాని, మొరంపల్లి అనూష, వాల్లారపు జయమ్మ, సందా మేరీ, మొరంపల్లి పుల్లమ్మ, దరిసిన చర్ల పద్మ, రాచమల్ల కుమారి, మోతుకూరి రమాదేవి, గద్దల శేషమ్మ, కుసుమ,అరుణ, పూసం సుజాత, వెన్నె రేవతి, ఎస్.కె మోదిన బి, కొంగ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటిస్థలాన్ని మండల కేంద్రంలో కేటాయించాలి.

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్

సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మార్చి9:తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 250 గజాల ప్లాటును కేటాయిస్తామని ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కేటాయించబోయే ప్లాట్లను చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 113, 114 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిలో కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు తూర్పింటి రవి, కట్టెల లింగస్వామి, సంగిశెట్టి జనార్ధన్ శనివారం ప్రభుత్వాన్ని కోరారు.

మిషన్ భగీరథ కార్మికులవి ఆత్మహత్యలు కావు అవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే.

- పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలి
- మిషన్ భగీరథ లో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి
- జీవో నెంబర్ 60 ని అమలు చేసి స్కిల్డ్ అన్ స్కిల్డ్ హై స్కిల్డ్ ప్రకారం జీతాలు ఇవ్వాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం కల్పించాలి
- మరణించిన కార్మికుల కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి.
- మిషన్ భగీరథ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి
- నేరుగా వర్కర్ అకౌంట్లోకి ప్రభుత్వం జీతం ప్రతి నెల ఒకటో తారీకు వెయ్యాలి
- అదనపు పని భారాన్ని తగ్గించాలి
- సరిపడ అదనపు సిబ్బందిని నియమించాలి
- కార్మికులపై ఏజెన్సీల అధికారుల ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలి
- ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి.

మిషన్ భగీరథ వర్కర్స్
జనరల్ బాడీ సమావేశం

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,(సాయి కౌశిక్),మార్చ్ 09, చర్ల మండల కేంద్రంలోని జిపి కాంప్లెక్స్ లో మిషన్ భగీరథ కార్మికుల డివిజన్ వ్యాప్త జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులు సమస్యలతో సతమతమవు తున్నారని బ్రతుకులకు భరోసా లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిషన్ భగీరథ కార్మికుల బతుకులను ఏజెన్సీలకు తాకట్టు పెట్టి గత ప్రభుత్వ%శీ% పబ్బం గడిపిందని అన్నారు గత ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించడం లో ఘోరంగా విఫలమైందని విమర్శించారు మిషన్ భగీరథ కార్మికులవి ఆత్మహత్యలు కావు అవి ముమ్మాటి కి ప్రభుత్వ హత్యలే అని నొక్కి చెప్పారు ప్రస్తుత ప్రభుత్వం మీద కార్మికులు వారి సమస్యలు పరిష్కరిస్తుందని కోటి ఆశలతోటి ఉన్నారని ఆ ఆశలను అడియాసలు చేయకుండా సీఎం స్పందించాలని మరణించిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి 50 లక్షల రూపాయలు ఇచ్చి బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు మిషన్ భగీరథ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడొద్దు

ఆత్మ ధైర్యంతో ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవని పిలుపునిచ్చారు 11వ తారీకు భద్రాచలం వస్తున్న సీఎం రాముల వారి సాక్షిగా మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలకు ఎంపీలకు పెండింగ్లో ఉండని జీతం కార్మికులకు ఇవ్వాల్సి వచ్చినప్పుడు ఎందుకు పెండింగ్లో పెడుతున్నారని ప్రశ్నించారు కార్మికులవి కడుపులు కావా ఆ కడుపులకు ఆకలి కాదా, కార్మికులకు అవసరాలు ఉండవా కార్మికులకు కుటుంబాలు లేవా అని ప్రశ్నించారు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు మిషన్ భగీరథ లో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ని అమలు చేసి స్కిల్డ్ అన్ స్కిల్డ్ హై స్కిల్డ్ ప్రకారం జీతాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం కల్పించాలని మరణించిన కార్మికుల కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి మిషన్ భగీరథ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని నేరుగా వర్కర్ అకౌంట్లోకి ప్రభుత్వం జీతం ప్రతి నెల ఒకటో తారీకు వెయ్యాలని

అదనపు పని భారాన్ని తగ్గించాలని సరిపడ అదనపు సిబ్బందిని నియమించాలని కార్మికులపై ఏజెన్సీల అధికారుల ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మేడిసుందర్,మద్ది లక్ష్మీ నరసింహారెడ్డి, ముల్క నరేష్, పవన్,%ూ%.శ్రావణ్,రావుల కిషోర్,నీలవాస్, వినయ్, రాజేష్, నవీన్, వినోద్, సాయి, రాజేష్, కృష్ణ, కిరణ్, సుబ్బు, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

మార్చ్ 16న కొత్తగూడెంలో "మాదిగల ఆత్మీయ సమ్మేళనం"ను జయప్రదం చేయండి.

- మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు. జోగారావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09, హైదరాబాద్ లోని మినిర్వా హోటల్ లో మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు, యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి.రవి మరియు సంఘ ముఖ్య నాయకుతో జరిగిన సమావేశంలో డా. పిడమర్తి. రవి మాట్లాడుతూ మాదిగలకు 12 % రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఈ నెల 10వ తేదీ నుంచి జరుగుతున్న "మాదిగల ఆత్మీయ సమ్మేళనాలు" జయప్రదం చేయాలని కోరినారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, బస్ స్టాండ్ దగ్గరలో గల "పకృతి ఆశ్రమం"లో ఈనెల 16న శనివారం సాయంత్రం 4 గం.లకు, డా.పిడమర్తి.రవి ముఖ్య అదితిగా విచ్చేయుచున్న "మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని" మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు, జిల్లా,నియోజకవర్గ,మండల నాయుకులు, ఉద్యోగ సంఘాల నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాలుగొని మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు.జోగారావు కోరినారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర యూత్ అధ్యక్షులు నక్కా.మహేష్,మాదిగ జే.ఏ.సి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ సర్పంచ్ గద్దల.రమేష్,బి.యస్.పి. రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి.సురేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు

జగదీష్ లెవెన్,మణి లెవెన్, గోదావరి లెవెన్, పాండ్యా లెవెన్ జట్ల విజయం.

అంతర్ రాష్ట్ర క్రికెట్ టో
యువసేన

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09, భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ రాజీవ్ గాంధీ అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో భాగంగా శనివారం జరిగిన మొదటి మ్యాచ్లో జగదీష్ లెవెన్ జట్టు బీట్ లెవెన్ జట్టుపై మూడు వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన బీట్ లెవెన్ జట్టు 10 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 61 పరుగులు చేశారు. ప్రతిగా జగదీష్ లెవెన్ జట్టు 9.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 64 పరుగులు సాధించి విజయం సాధించారు. జగదీష్ లెవెన్ జట్టులోని జగ్గు 26 బంతుల్లో 31 పరుగులు చేశారు. ఈ జట్టులోని జగ్గు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు బుడగం శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.

రెండవ మ్యాచ్లో మణి లెవెన్, రేగుబల్లి జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మణి లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేశారు. ఈ జట్టులోని నితిన్ 21 బంతుల్లో 30 పరుగులు,పవన్ చందు 14 బంతుల్లో 27 పరుగులు, తేజ 13 బంతుల్లో 26 పరుగులు సాధించారు. గెలవడానికి 114 పరుగులు చేయవలసిన రేగుబల్లి జట్టు 9 ఓవర్లలో కేవలం 37 పరుగులు మాత్రమే సాధించి అంతా అవుట్ అయ్యారు. మణి లెవెన్ జట్టులోని పండు రాక్స్ రెండు ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును ప్రముఖ ఎల్ఐసి ఏజెంట్ పరిమి శ్రీనివాస్ అందజేశారు.

మధ్యాహ్నం జరిగిన మూడవ మ్యాచ్లో గోదావరి లెవెన్ జట్టు, సమీర్ లెవెన్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గోదావరి లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 89 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ప్రేమ్ 28 బంతుల్లో 37 పరుగులు, దిలీప్ 24 బంతుల్లో 36 పరుగులు సాధించారు. సమీర్ లెవెన్ జట్టు కేవలం 60 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలయ్యారు.

గోదావరి లెవెన్ జట్టులోని దిలీప్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిలకా వెంకట రమణారెడ్డి అందజేశారు. సాయంత్రం జరిగిన నాలుగో మ్యాచ్లో పాండ్యా లెవెన్ జట్టు, కంత్రి వాసు లెవెన్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాండ్యా లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 118 పరుగులు చేశారు. ఈ జట్టులోని సంతు రెండు సిక్స్ లు,ఆరు ఫోర్ ల సాయంతో 23 బంతుల్లో 43 పరుగులు, కార్తీక్ మూడు సిక్సు, నాలుగు ఫోర్ల సాయంతో 15 బంతుల్లో 37 పరుగులు సాధించడంతో భారీ స్కోరు సాధించారు. దీనికి ప్రతిగా కంత్రి వాసు జట్టు 10 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 52 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. పాండ్యా లెవెన్ జట్టులోని సంతు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును టోర్నమెంట్ నిర్వాహకులు కాపుల శ్రీను(ఏసు) అందజేశారు.

విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో 10 తరగతి వీడ్కోలు సమావేశం

SAYONARA FEST
Sweet Ending to a New Beginning
VIGNAN
SCHOOLS

SAYONARA FEST
Sweet Ending to a New Beginning
VIGNAN
GROUP

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09: భువనగిరి పట్టణంలో సోమరాధాకృష్ణ ఫంక్షన్ హాల్ నందు శనివారం రోజున 10వ తరగతి వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉమా మహేశ్వర్ విచేసినరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులు పుస్తకాలతో పాటు సమాజాన్ని చదువాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.కావున సమాజంలో చాలా రకాలైన మనుషులు ఉంటారు. అంతే కాకుండా మార్చ్ 18వ తారీకు 10వ తరగతి పరీక్షలు ఉన్నాయి. కాబట్టి కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త సంగరాజు శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఈ పరీక్ష సమయంలో దాదాపు 7 గంటలు నిద్ర, 14 గంటలు చదవడానికి సమయాన్ని కేటాయించాలని విద్యార్థులకు తెలిపారు. సెల్ ఫోన్ ను తక్కువ ఉపయోగించి తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల, దేశం పట్ల గౌరవం ఉండాలని అలా ఉన్నప్పుడు మనం ఎదైన సాధిస్తాం అని తెలిపారు.విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ..జీవితం చాలా విలువైనదని అలాంటి దానిలో ఈ మధ్యలో కొంత మంది స్ట్రెస్ కు గురి అవుతున్నారు కాబట్టి ఎలాంటి సమస్యలైన కొద్దిగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే సక్సెస్ అనేది ఉంటుందని తెలిపారు.కాబట్టి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి కానీ ఆత్మహత్యల వైపు వెళ్ళవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో %జుఖ=ా ఖ×ఋ ాూాో ాజునూాూ% పాంప్లేట్ ను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, డి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ అపర్ణ, స్వాతి,అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పరసించిపోయారు.

అన్ని శాఖలకు ఒక న్యాయం- పారిశుద్ధ్య కార్మికులకు మరొక న్యాయమా!!

పారిశుద్ధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలి....వంగపల్లి

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09 :రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న కార్యనిర్వహణ శాఖకు సంబంధించిన వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు ఒక న్యాయం పారిశుద్ధ్య కార్మికులకు మరో న్యాయమా అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం %హచీ% గార్డెన్లో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వంగపల్లి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న వివిధ డిపార్ట్మెంట్ లైన విద్యుత్ డిపార్ట్మెంట్ కావచ్చు,విద్యా రంగం కావచ్చు, వైద్యరంగం కావచ్చు,మైనింగ్ డిపార్ట్మెంట్ లో ఇలా అనేక శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ లేదా కాంటాక్ట్ పద్ధతిలో ఒక 5ఎండ్లనుండో లేదా 7 యేండ్ల నుండి పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్య కార్మికులను కూడా పర్మనెంట్ చేయాలని వంగపల్లి డిమాండ్ చేశారు.దేశాన్ని శుభ్రత ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర మరువు రానిదని ,గ్రామాల్లో పట్టణాల్లో మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మ్యాన్ హెూల్ లో దిగి ఊపిరాడక చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు,కార్మిక చట్టాల ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు అధునాతన పరికరాలు ఇవ్వాలని,వాటి ద్వారానే పనులు చేయించాలని చెబుతున్నప్పటికీ ప్రభుత్వాలు పరికరాలు ఇవ్వకుండా వారి చావులకు కారణం అవుతుంది అన్నారు దేశంలో కార్మిక చట్టాలు మరియు సఫాయి కర్మచారి ఆందోళన కార్యక్రమాలు జరిగినప్పటికీ ఇంకా ఆ చట్టాలు అమలు కాకపోవడం బాధాకరం అని అన్నారు.కరోనా కష్టకాల సమయంలో కూడా డాక్టర్లతో పాటుగా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉండి ప్రజలకు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందించారని వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని ఆవేదన చెందారు.మనుషుల మలమూత్రలాను ఎత్తిపోస్తూ దుర్భర జీవితాలు గడుపుతున్న దళిత పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం జరగట్లేదని అవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో పనిచేస్తున్న అత్యధిక శాతం మాదిగలేనని అందువల్లనే మాదిగల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపట్లేదు అని మాకు అర్థమవుతుందని అన్నారు.వివిధ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల కంటే పారిశుద్ధ్య కార్మికులే తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పని చేస్తున్నారని ముందుగా పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసిన తర్వాతనే విద్యారంగంలో,వైద్యరంగంలో,విద్యుత్ శాఖలో,మైనింగ్ శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి గ్యార నరేష్,నియోజకవర్గం కో ఇంఛార్జి గ్యాద పాక మల్లేష్,ఆలేరు మండల అధ్యక్షుడు అందే సుధాకర్,ఆత్మకూరు మండల అధ్యక్షుడు మందుల పరుష రాములు, మండల ప్రధాన కార్యదర్శి రాంచర్ల సిద్దులు,ఆలేరు పట్టణ అధ్యక్షులు రాగల్ల విజయ్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు బోడ నరేష్,సైదాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11న హైదరాబాద్ వక్ఫ్ బోర్డు కార్యాలయం ముందు నిరసన

- శేక్ హమీద్ పాషా..యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక కో కన్వీనర్

యాదాద్రి భువనగిరి జిల్లా
వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09: భువనగిరి పట్టణంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో శనివారం రోజున వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కో కన్వీనర్ శేక్ హమీద్ పాష మాట్లాడుతూ..ఈనెల 11న హైదరాబాద్ లోని వక్ఫ్ బోర్డు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి బోర్డు చైర్మన్ మరియు సీఈఓ గారికి యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూముల కబ్జాలపై వివరించి భూములను కాపాడవలసిందిగా కోరుతామని ఆయన తెలిపారు.అదేవిధంగా వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అయితున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వక్ఫ్ బోర్డు అధికారులు కానీ పట్టించు కోవడంలేదని స్థానికంగా ఉన్నటువంటి ముస్లింలు ఈ బాధ్యతలు తీసుకోవాలని ప్రజల ఈ కబ్జాలను అడ్డుకోవాలని లేనియెడల భవిష్యత్తు కాలంలో ముస్లిం మైనార్టీ సోదరులకు బొందలు పెట్టుకునే స్థలం కూడా లేకుండా అవుతుందని అన్నారు.ఈ భూమిని కొంతమంది ధనిక వర్గాలకు కబ్జాలు కాకుండా సమాజంలోని పేద ముస్లింల అభివృద్ధి కోసం సామూహిక అవసరాలకు ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా నాయకులు %ౖ౧\% లతీఫ్,ఎండి యూసుఫ్, కొలుపుల వివేకానంద్,అబ్దుల్ రెహమాన్, ఎండి జలాల్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి మా లక్ష్యం .

- సీసీ రోడ్ల ను ప్రారంభించిన
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .

సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. వేంసూరు గ్రామంలో 50 లక్షల నిధులతో పూర్తి చేసిన సీసీ రోడ్ల ను శనివారం సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించినారు.

అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం లో పాల్గొని ఎన్నికలు ముందు ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో అభివృద్ధి చేస్తున్నాము అని మేము పక్కా లోకల్ అని అభివృద్ధి చెయ్యటమే మా లక్ష్యం అని తెలిపినారు.

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కరించండి .

- ప్రభుత్వం వారిని ఆదుకోవాలి .
- సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి కి వినతి పత్రం అందజేత.

సికి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్. సత్తుపల్లి పట్టణంలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం చేసి వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల ఉచిత బస్సు ప్రయాణం హర్షించదగిందే అయినా దీని వలన ఆటో డ్రైవర్లు ఓనర్లు తీవ్రంగా నష్టపోతున్నారని వారిని ప్రభుత్వం ఆదుకొని ఒక్కొక్కరికి సంవత్సరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఆటో డ్రైవర్లకు ఇప్పటికే ఈఎంఐ కట్టలేక ఆటోలు ఫైనాన్స్ వాళ్ళు తమ ఆటోలను తీసుకు వెళుతున్నారని సత్తుపల్లిలో మూడు సీట్లు ఉండాలి రెండు సీట్లు ఉండాలి అంటూ బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆంక్షలు పెడుతున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దీంతోపాటు ఆటో డ్రైవర్ ఇళ్లస్థలాలు లేనటువంటి వాళ్లకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద దృష్టికి తీసుకుపోవటం జరిగిందని ఆటో డ్రైవర్లు ఓనర్లు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఇప్పటికే ముఖ్యమంత్రి 15000/- ఇస్తామని ప్రకటించారని మీరు చెప్పిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతామని అదేవిధంగా బ్రేక్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి సమస్యలు లేకుండా పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం అర్హులైనటువంటి వారందరికీ ఇందిరమ్మ ఇల్లు తప్పక ఇస్తామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే.

ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎస్కే యాకూబ్ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ షౌకత్ శ్రీనివాస్ రావు సిపిఐ టౌన్ నాయకులు పాలకుర్తి వీరయ్య వై ఎఫ్ నాయకులు బి అజయ్ న్నరళి వెంకట్రావు బొంతు రమేష్ పసుమర్తి శ్రీనివాసరావు ఎస్ కే బాజీ నాగరాజు గద్దల రాంబాబు ప్రసాదు వెంకటేశ్వరరావు సత్యం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నూతన మస్జీద్ ప్రారంభోత్సవం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం పద్మాపురం గ్రామంలో సుమారు 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన జామియా మస్జీద్ ను ముఖ్య అతిథులుగా మాస్టర్ జుబేర్ సాహెబ్ , మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ , మౌలానా అహ్మద్ సహేబ్ , ముఫ్తి షాకిల్ సాహెబ్ , ఆయా మస్జీద్ ల ఇమామ్లు పాల్గొని అందరూ కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ఆయా మండలాల ముస్లిం సోదరులు, మస్జిద్ కమిటీ వారు మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థిగా బుర్ర నర్సి గౌడ్ ప్రకటించడం హర్ష నియమం.

బిజెపి పార్టీ జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి..

సికె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మార్చు 9.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడి పెల్లి గ్రామానికి బిజెపి పార్టీ జిల్లా సెక్రెటరీ కొప్పుల యాదిరెడ్డి. మాట్లాడుతూ.

భారతీయ జనతా పార్టీ 195 ఎంపీ స్థానాలు శనివారం నాడు ప్రకటించిన తెలంగాణలో 9 స్థానాలు అభ్యర్థులను ఖరారు చేయగా యాదాద్రి భువనగిరి పార్లమెంటుకు తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థపరుడు మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బుర్ర నరసయ్య గౌడ్ కి ప్రకటించడం చాలా సంతోషంగా ఉన్నదని మాట్లాడినారు.

24వ మహాశివరాత్రి వార్షికోత్సవ కళ్యాణం.

సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 09.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో. శ్రీ భవాని సమేత సంగమేశ్వర స్వామి దేవాలయం 24వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. గుడి చైర్మన్ అవసలి గిరేంద్ర చారి మాజీ సర్పంచులు కీసరి రామిరెడ్డి కాసుల కృష్ణ. గ్రామ పెద్దలు బద్దం సంజీవరెడ్డి నోముల జంగారెడ్డి జక్క వెంకటేశం. కందుల తానేష.మంద నరసింహ వీరేశం వరికుప్పల మల్లేశం దానయ్య కీసరి వెంకటరెడ్డి పన్నా వాసుదేవరెడ్డి సుర కంటి మురళీధర్ రెడ్డి పాల్గొని శివరాత్రి మహోత్సవ కళ్యాణం వేడుకలు వైభవంగా నిర్వహించినారు. వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినారు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినారు.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

- రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య పటేల్
- ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపించాలి.

మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధనకై
ప్రెస్ మీట్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న మున్నూరు కాపులు జనాభా శాతం లో అధిక భాగంలో ఉన్నాము. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిలో కూడా మున్నూరు కాపు సభ్యులకు తక్కువ సీట్లు కేటాయించారు. రాష్ట్ర జనాభాల్లో కులాల ప్రాతికపదిన కులాల కార్పొరేషన్ లో ఏర్పాటు చేస్తే వారికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది .మున్నూరు కాపులకు మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రతి ఒక్కరికి వినతి పత్రం అందజేయటం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మున్నూరు కాపులు ఓట్లు ద్వారానే ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ రెండు లక్షల 50 వేల కోట్లల్లో మున్నూరు కాపు కార్పొరేషన్ కి 5వేల కోట్ల రూపాయలు కేటాయించలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు జనాభా లో అధిక శాతం కలిగి ఉన్నారు. వీరు సామాన్య కుటుంబాలు చెందిన వారు. వీరులో నిరుద్యోగులు ఎక్కువ శాతం మంది ఉన్నారు. వీరికి ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్,ఎడ్ల రవి పటేల్,బండి సంజయ్, బాలకృష్ణ పటేల్,దేశెట్టి శివ,రాయుడు పటేల్ ,వల్లల,ప్రసాద్ రావు,రంగారావు,నాగ భూషణం,బాపట్ల మురళి,వరాల వేణు,తమ్మల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా శాంతినికేతన్ విద్యాసంస్థలు ఫేర్వెల్ పార్టీ సంబరాలు

SANTHI NIKET
FAREWELL DAY
SAYONARA

సికె న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్

ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని ఎం ఈ రెడ్డి ఫంక్షన్ హాల్లో శాంతినికేతన్ విద్యాసంస్థలు ఫేర్వెల్ డే ప్రోగ్రాం 9 వ తరగతి విద్యార్థులు 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులందరూ మంచి ర్యాంకులు సాధించాలని పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కేశవరావు, ఝాన్సీ, జోనల్ సుధీర్ డీన్ ఫణి శ్రీ, ప్రభంజని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ఇసనపల్లి కమలమ్మ కు నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం / తల్లాడ మార్చి 9, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో ఇసనపల్లి కమలమ్మ వడదెబ్బ తో మృతి చెందారు.. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు కమలమ్మ కు నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కమలమ్మ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో ఎల్లంకి వెంకటయ్య, రాకేష్, గ్రామ నాయకులు ఉన్నారు

మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ (ఈ,ఎం) డి సత్యనారాయణ రావు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,

సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఈ,ఎం) డి సత్యనారాయణ రావు తమ అధికారిక పర్యటన లో భాగంగా ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో సంబంధిత అధికారులతో కలిసి శనివారం నాడు పికేఓసి -2, పికేఓసి-4 మరియు మణుగూరు ఉపరితల గని వ్యూ పాయింట్ ను సందర్శించారు.

ఈ పర్యటనలో భాగంగా పికేఓసి 2 మరియూ పికేఓసి 4 ఉపరితల గనులను వ్యూ పాయింట్ ద్వారా సందర్శించి బొగ్గు మరియు ఓబి వెలికితీత ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఓసీ-2 ప్రాజెక్ట్ లోని ఓబి వెలికితీత 15 క్యూబిక్ మీటర్ షావేల్ మరియు డంపర్ యంత్రాల పని తీరును పరిశీలించారు. భారీ యంత్రాల పని గంటలను పూర్తి స్థాయిలో వినియోగించి డిపార్ట్మెంటల్ ద్వారా ఓబి వెలికితీతను 100 శాతం ఉత్పత్తి సాధించాలని సూచనలు చేశారు. బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే యంత్రాలను ముందస్తు మరమ్మత్తు చెయ్యడం ద్వారా యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి అని సూచన చేశారు. అనంతరం మణుగూరు ఉపరితల గని ని వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను వీక్షించారు. మణుగూరు ఓసి నందు పని స్థలాలో ధూమ్మి ధూళి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు డైరెక్టర్ (ఈ, ఎం) కే వి రావు, ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య, జిఎం (ఓసిపి) డివిఎస్ సూర్యనారాయణ రాజు, పిఓ పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్ , పిఓ ఎంఎన్జిఓసి శ్రీనివాస చారి, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు , ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎంఎన్ జిఓసి రవీందర్ , ఓసీ-2 మేనేజర్ (ఆపరేషన్స్) డి శ్రీనివాస్ , సీనియర్ సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్ , సర్వే అధికారి చిట్టా శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వార్షికోత్సవ కళ్యాణం.

2024/3/8 12:54

సీకె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 09.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో. శ్రీ భవాని సమేత సంగమేశ్వర స్వామి దేవాలయం 24వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. గుడి చైర్మన్ అవసలి గిరేంద్ర చారి మాజీ సర్పంచులు కీసరి రామిరెడ్డి కాసుల కృష్ణ. గ్రామ పెద్దలు బద్దం సంజీవరెడ్డి నోముల జంగారెడ్డి జక్క వెంకటేశం. కందుల తానేష.మంద నరసింహ వీరేశం వరికుప్పల మల్లేశం దానయ్య కీసరి వెంకటరెడ్డి పన్నా వాసుదేవరెడ్డి సుర కంటి మురళీధర్ రెడ్డి పాల్గొని శివరాత్రి మహోత్సవ కళ్యాణం వేడుకలు వైభవంగా నిర్వహించినారు. వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినారు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినారు.

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.

సి.కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 9.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గుడి నిర్మాణ దాతలు వ్యవస్థాపక ధర్మకర్తలు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి బొల్లంపల్లి ఇంద్రసేనారెడ్డి పగడాల అశోక్ ఆధ్వర్యంలోకళ్యాణ ఘనంగా నిర్వహించినారు. వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినారు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించినారు.పగడాల అశోక్ కుమార్ పుణ్యక్షేత్రం గుడి మహిమల గురించి మాట్లాడుతూ 8వ శతాబ్దంలో వెలసిన పుణ్యక్షేత్రము ఎంతో మహిమగల పుణ్యక్షేత్రముగా గుర్తింపు ఉన్నదని భక్తులు కోరిన కోరికలు తప్పనిసరిగా నెరవేర్చే ఈ గుడి చాలా అత్యంత ప్రచుర్యం పొంది ఉన్నదని భక్తులు భావిస్తూ ఉంటారు. ఇక్కడ ప్రత్యేకంగా జల రామలింగేశ్వరము భగవంతుని దర్శనం చేసుకోవచ్చని మాట్లాడినారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం సాగర్ రింగ్ రోడ్ లోని బైరాములగూడ వంతెన ప్రారంభోత్సవం

సికే న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్ :సాగర్ రింగ్ రోడ్డులోని బైరామల్ గూడ లోని ఆలేఖ్య టవర్స్ వద్ద దాదాపు 178 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన స్కై పై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి మరియు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు,సీనియర్ నాయకులు,నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు, అధ్యక్షురాళ్లు,పలు విభాగాల కమిటీ ఛైర్మన్లు, ధర్మకర్తలు, అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఆధ్వర్యం లో మణుగూరు ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ ఉచిత శిక్షణ.

ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,మణుగూరు ప్రాంతానికి చెందిన సింగరేణి కుటుంబాల మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల పై ఉచిత శిక్షణ ఇవ్వడం జరిగింది.

సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యఒగ యువతి యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ %ఽ% ఎంటర్ ప్రిన్యూర్షిప్, తెలంగాణ స్టేట్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రేన్యూర్షిప్ సహకారంతో మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని, ఇందులో కాస్మోటాలజీ (మహిళలు), డ్రోన్ టెక్నీషియన్, సోలార్ టెక్నీషియన్, సెల్ టెక్నీషియన్, టూ వీలర్ మెకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ డిటిపి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కోర్సులతో పాటు మొత్తం 38 కోర్సులకు దరఖాస్తు కొరారు . కాస్మోటాలజీ కోర్సుకు ఎలాంటి విద్యార్హత అవసరం లేదని, ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, పదవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. ఒకొక్క బ్యాచ్ కు 20 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, మణుగూరు ఏరియా కు చెందిన 18 నుండి 42 ఏళ్ల వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను ఆన్ లైన్ ఎస్ సి సి ఎల్ వెబ్ సైట్ ద్వారా www.scclmines.com/apprenticeship ద్వారా : 15.03.2024) చేసుకొని మరియు ప్రింట్ తీసుకున్న కాపీ, సర్టిఫికెట్స్ మణుగూరు ఏరియా ఎంవిటిసి కార్యలయం నందు సమర్పించాలని తెలియజేశారు.

గమనిక: ట్రైనింగ్ శిక్షణ కాలంలో ఎలాంటి జీత భత్యాలు చెల్లించబడవు/ ఎటువంటి గాయం/ ప్రమాదము జరిగినను సింగరేణి ద్వారా నష్ట పరిహారం కోరడం జరుగదని అలాగే శిక్షణ తరువాత సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు క్లెయిమ్ చేయమని బాండ్ ను సిద్ధపర్చి, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలో మరియు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తుతో పాటు జత చేసి పంపాలి. ఇట్టి అవకాశాన్ని మణుగూరు ఏరియా పరిసర ప్రాంతాల యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఎనుగు సుగంధిని - సురేందర్ రెడ్డి గార్ల దంపతులకు శివాజీ యూత్ ఘన సన్మానం

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ :- మండల కేంద్రంలో శ్రీ కనుకదుర్గ దేవాలయాన్ని అత్యంత అద్భుతంగా నిర్మించి, ఉత్సవాలను ఘనంగా నిర్వహించి గ్రామ సేవలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ నిర్మాణ దాతలు ఎనుగు సుగంధిని - సురేందర్ రెడ్డి గార్ల దంపతులను శివాజీ యూత్ అధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అద్యక్షులు కోరే మల్లేష్ శ్రీ రామలింగేశ్వర ఆలయ మాజీ చైర్మెన్ మురారిశెట్టి మల్లేశం యూత్ సభ్యులు రంగ శ్రీను, దిగోజు శ్రీనివాస చారి,రాగటి సత్యనారయణ, తవిటి వెంకన్న,పంజాల మధు,మొలుగూరి రాజు,లోడి నిఖిల్, తొండల అనిల్,పైళ్ళ రాజు, పంజాల మహేష్,కొంగరి మహేష్,కోరే మహేష్, లోడి మహేష్,కోరే గణేష్, ఉగ్గె ప్రమోద్,పబ్బతి గౌతమ్, మల్ల సాయి తదితరులు పాల్గొన్నారు...

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి ఉత్తమ్

పట్టణంలోని అభివృద్ధి పనుల పరిశీలన

వేసవి కాలంలో తాగునీటి ఎద్దడిని నివారించండి

పట్టణ అభివృద్ధి పనులు పూర్తి చేయండి

అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 09: భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేశారు. సంబంధిత శాఖ అధికారులతో కలిసి పట్టణంలోని టౌన్ హాల్ నిర్మాణానికి కోటి రూపాయలు నిధుల మంజూరు మంజూరు చేసి టౌన్ హాల్ డెవలప్మెంట్ పై సమీక్ష మరియు పట్టణంలోని మెయిన్ రోడ్డు పనుల పరిశీలన,అలాగే రామస్వామి గట్టు వద్ద మోడల్ కాలనీకి 74 కోట్ల నిధులు మంజూరు చేసిన జరుగుతున్న పనులను పరిశీలించారు. అలాగే క్రైస్తవుల కొరకు బరియల్ గ్రౌండ్ కి 50 లక్షల రూపాయల నిధుల మంజూరు పనుల పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖ అధికారులు కు వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు తదనంతరం కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సామల రామిరెడ్డి న్యాయవాదుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ

నేను 10 ఏళ్ల క్రితం మంత్రిగా ఉండి ఆనాడు మొదలుపెట్టిన మోడల్ కాలనీ రామ్ సామి గుట్ట దగ్గర 2,165 ప్లాట్లు పనులు అప్పటి ప్రభుత్వం మధ్యలో వదిలేసి అర్ధాంతరంగా పనులు ఆగిపోవడంతో మరలా ఇప్పుడు ఆ పనులు 74 కోట్లు నిధులు వెచ్చించి త్వరగా పూర్తిచేసి నిరుపేదలైన వారికి అతి త్వరలో అట్టి ఇండ్లను అందించడం జరుగుతుందని అదేవిధంగా హుజూర్నగర్ లోని మెయిన్ రోడ్డు చాలా కాలం నుండి పెండింగ్లో ఉండటం వలన దానిని వెంటనే పైప్ లైన్లు కూడా మరల రిపేరు చేసి కొత్తవి వేస్తూ త్వరలోనే రోడ్డు కూడా వేయడం జరుగుతుందని ప్రధాన రహదారి నుండి మఠంపల్లి నుండి లింగగిరి వరకు 5 కోట్లతో డబల్ రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని హుజూర్నగర్ పట్టణంలో ఎండాకాలం దృష్ట్యా మంచినీటి ఎద్దడి ఉన్నది కావున అట్టి విషయాన్ని గమనించి మంచినీటి అవసరాల కొరకు 1 కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి లిఫ్టులు నా హయాంలోనే వేయడం జరిగిందని వాటిని మరల ఏమైనా రిపేర్లు ఉంటే పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన పొదెం వీరయ్య.

on OnePlus
Bhadrachalam 2024.03.09 15:32
on OnePlus
on OnePlus
Bhadrachalam 2024.03.09 15:33

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మరియు ఇతర మంత్రులు భద్రాచలం మరియు మణుగూరు పర్యటన నేపథ్యంలో భద్రాచలంలోని రివ్యూ, మణుగూరు లోని బహిరంగ సభ స్థలాలను పరిశీలించిన.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, తుంబూరు దయాకర్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరెల రవికుమార్, భద్రాచలం టౌన్ ప్రెసిడెంట్ సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలుసు సతీష్, ఆడబాల వెంకటేశ్వర్లు, భోగాల శ్రీనివాసరెడ్డి, జిందా, కోటేష్, కుంజా శ్రీను,యూత్ కాంగ్రెస్ నాయకులు సరెళ్ళ వెంకటేష్, సుధీర్, ప్రదీప్, వరుణ్, సాంబశివరావు, సిద్ధి గణేష్,రాము, చంటి, వారితో పాటుగా... భద్రాచలం,పినపాక నియోజకవర్గం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్ యూత్ కాంగ్రెస్ నేతృత్వంలో సన్నాహక సమావేశం.

బూర్గంపహాడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకై శ్రీ కారంచుట్టేందుకు గాను,లాంఛనంగా ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా మార్చ్ 11న పినపాక నియోజకవర్గం,మణుగూరు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి "ప్రజాదీవెన సభ" ను విజయవంతం చేసేందు కై నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతురెడ్డి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు- శ్రేణుల సమన్వయంతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మందా నాగరాజు బిగ్ బ్లాక్ బార్ల నాగమణి గారు, నాయకులు, ప్రముఖ న్యాయవాది భజన సతీష్ -అబ్దుల్ ఘని హుస్సేన్ -గుండె వెంకన్న - యువజన శ్రేణులు నిమ్మల హరీష్ యాదవ్- యడమకంటి సుధాకర్ రెడ్డి- పుట్టి ప్రసాద్ దేగల తిరుమల రావు, పుట్టి వెంకటేశ్వర్లు రాజేష్, రాము, సీతారాం ,రవి వర్మ,దుర్గ, సాయి,చీర నాని,దేగాల ప్రతాప్, చంద్రు బాలకృష్ణ ,సారధి, అఖిల్-ఇతర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ సభ్యులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయాలి.

సి కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,

పీవీ కాలనీలో సేవా భవన్ ప్రారంభోత్సవంలో ఏరియా జిఎం దుర్గం రామచందర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయాలని ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు, శనివారం సాయంత్రం పీవీ కాలనీలో 11 లక్షల రూపాయల వ్యయంతో సింగరేణి యాజమాన్యం నిర్మించిన సింగరేణి సేవా భవన్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా వేద పండితుని మంత్రోచ్ఛారణల నడుమ కొబ్బరికాయలు కొట్టి రిబ్బన్ కత్తిరించి ఏరియా అధికారులు కార్మిక సంఘాల నాయకులు, సేవా మహిళలతో కలిసి ఆయన సేవా భవన్ ప్రారంభించారు, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఖర్చుకు వెనకాడకుండా సింగరేణి యాజమాన్యం టైలరింగ్, బ్యూటిషియన్, మగ్గం వర్క్, డిటిపి కోర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఫ్లవర్ మేకింగ్, సెల్ ఫోన్ ,ఏసీ రిపేరింగ్, జనపనార బ్యాగుల తయారీ, బొమ్మల తయారీ లాంటి చేతివృత్తులలో సింగరేణి కార్మిక కుటుంబాలకే కాకుండా సింగరేణి నిర్వా స్థితులకు సమీప గ్రామాల మహిళలకు యువతి యువకులకు శిక్షణ ఇప్పించడంతో పాటు వారు సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించే విధంగా ఖాదీ గ్రామోద్యోగ్ మరియు ఎం ఎస్ ఎం ఈ లాంటి ప్రభుత్వ సంస్థల సహకారంతో సింగరేణి యాజమాన్యం మహిళలకు అన్ని విధాలుగా తోడ్పటును అందిస్తోందని ఆయన తెలిపారు. ఆసక్తి గల మహిళలు చేతి వృత్తి శిక్షణ తరగతులను సేవా భవన్ ను సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు, అనంతరం సేవా మహిళల ఆధ్వర్యంలో జిఎం గారికి కృతజ్ఞతా భావంతో పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమానికి ముందు సింగరేణి ఏరియా హాస్పిటల్ లో రూపాయల ఖర్చుతో నిర్మించిన నూతన మెడికల్ స్టోర్స్ అదనపు గదుల ప్రాంగణాన్ని కూడా ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం వీసం కృష్ణయ్య , ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, ఏఐటిటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు , సీనియర్ పిఓ ఎస్.శ్రీనివాస్, డివై.ఎస్ఈ (సివిల్) వై రాజేంద్ర ప్రసాద్, సేవ సెక్రటరీ షకీరా, సేవ సభ్యులు, ఈఈ(సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ , తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో

పేద,మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మన దేశంలో వంట గ్యాస్ సిలిండర్ పై రూపాయలు 100 తగ్గించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి అధ్వర్యంలో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొట్టు అబ్బయ్య,మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి హాజరైనారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి, కళ్లెం రవీందర్,మండల కార్యదర్శి నాగం శేకర్ రెడ్డి,ఓబీసీ మోర్చ అధ్యక్షుడు బండి ఉప్పలయ్య, కిసాన్ మోర్చ అధ్యక్షుడు సోలిపురం నర్సిరెడ్డి, సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్,యువ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్, యువ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్,మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శులు డి.శైలజ,ఎస్. చిత్రలేఖ, ప్రేమలత రెడ్డి,సంధ్య,పుష్ప, పద్మ,అలివేల,జ్ఞానేశ్వరి,శిరీష,అరుణ,అనిత,మంగమ్మ,వాణి, వరలక్ష్మి,పారిజాత,సంగీత, శోభ, బూత్ అధ్యక్షులు నర్రముల రామ లింగయ్య,కొల సోమేష్,కృష్ణారెడ్డి,బద్రి, నరేందర్,భాస్కర్ రెడ్డి,నరేష్,శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు,వీరాస్వామి,మహేష్,విజయ్ మండల నాయకులు, యువ మి నాయకులు వివేకానంద,మణికాంత్, మణికంఠ, రాజు, శ్రీనివాస్, కృష్ణమూర్తి,రాజయ్య,స్వామి, ప్రవీణ్, తరుణ్,సాయికుమార్, నరేష్,కుమార్,శోభన్ బాబు,యాదగిరి,మల్లయ్య,వెంకన్న, నరేష్, సతీష్,వెంకటేష్, రాజు,బాలనరసయ్య,కుమార్,సాయి,రాకేష్,నవీన్,ప్రవీణ్, శేఖర్, శ్రీకాంత్, రాజశేఖర్,చందు, రమేష్,మచ్చ గిరి,బాలరాజు,సాయిబాబా,కృష్ణ,శీను,మల్లయ్య,మహేష్,చంద్రయ్య, మధు,గణేష్,పాపయ్య,నాగరాజు,వెంకటయ్య,నర్సిరెడ్డి,రమేష్,బిక్షం,సూర్యప్రకాష్,వ ంల్లేష్,సాయికుమార్,రాజు,సాయి,శ్రీశైలం,నవీన్,స్వామి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి ని ఆహ్వానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి అందజేశారు.అదేవిధంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మినిస్టర్ క్వాటర్స్ లో పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి మంత్రులు కొండ సురేఖ,శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లను కలసి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలుకు ఆహ్వానించారు అందజేశారు..వీరితో పాటు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,యాదాద్రి మున్సిపల్ కౌన్సిలర్లు,ఆలయ ఈవో రామకృష్ణ రావు, ఆలయ ప్రధాన అర్చకుడు నల్లంధిగల్ నరసింహచార్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండాలి.

కొడారి వెంకటేష్. సామాజిక కార్యకర్త

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 09:వేసవి కాలంలో ప్రజలు , ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో తెలంగాణ ఎం ఆర్ పి ఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన "మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ" కార్యక్రమం ను ఆయన ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రయాణికులు వేసవికాలం లో ఆరోగ్యాన్ని హాని కలిగించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీం లాంటి వాటి జోలికి వెళ్లకుండా, మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం-దామాచర్ల జనార్దన్

శ్రీ దామచర్ల జనార్ధనరావు గారికి
స్వాగతం - సుస్వాగతం

సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)తేది రాష్ట్రము అభివృద్ధి చెండాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అవుతుంది అని దామచర్లజనార్దన్ అన్నారు ఈరోజు రాత్రి ఒంగోలు నగరంలోని 25%ౘ%26వ డివిజన్ లకు చెందిన వైసీపీ నాయకులు త్రిపురం రామకృష్ణ, వేమూరి సునీల్, పెరుమాళ్ళ బ్రహ్మానందం, బైసాని కిరణ్,స్వీట్ షాప్ బాబీ/నాని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది, వారితో పాటు వారి ఆర్యవైశ్య నాయకులు మరియు ఇతరలు సుమారుగా 50 మందికీ జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నడం జరిగినది.

సీఎం పర్యటన కార్యక్రమం సంబంధిత అధికారులు విజయవంతం అయ్యేలా కృషి చేయాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),మార్చ్ 09,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి పర్యటన విజయవంతం అయ్యేలా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు.

శనివారం నాడు సాయంత్రం భద్రాచలం మార్కెట్ యార్డులో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, ఎస్పీ రోహిత్ రాజ్ మరియు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర క్యాబినెట్ మంత్రులతో కలిసి భద్రాచలం పర్యటించనున్నారని తెలిపారు.

ముందుగా సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని, మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేలమంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభిస్తారని, తదుపరి భోజన అనంతరం, మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాట్లు చేసిన హెలిపాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా ఎస్పీ తనిఖీ చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్, మొదలగు అత్యవసర ఏర్పాట్లు చేయాలన్నారు. దేవస్థానం మరియు బహిరంగ సభ జరిగే ప్రదేశాలలో ఎలక్ట్రికల్,జనరేటర్, ఏసీల ఏర్పాటు వాహనాల పార్కింగ్ కొరకు వసతి ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి దైవదర్శనం, సమీక్షా సమావేశం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు సిట్టింగ్ అరేంజ్మెంట్, మంచి నీటి వసతి, పరిశుద్ధ శాఖాహార భోజన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆర్డీవో భద్రాచలం ను ఆదేశించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగవలసిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని అలాగే దానికి సంబంధించిన ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.

బార్కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ ఏర్పాట్లు, కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ, ఏర్పాట్లన్నీ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవిని ఆదేశించారు.

భద్రాద్రి కొత్తగూడెం డిఆర్ఓ రవీంద్రనాథ్ ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించ వలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించాలని అందుకు ప్రత్యేకంగా లైజన్ ఆఫీసర్ను నియమించి ప్రజలు ఏ మండలం నుంచి వస్తున్నారో వారు సమావేశం కాగానే తిరిగి గమ్యస్థానాలకు చేరే విధంగా సంబంధిత లైజన్ ఆఫీసర్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. సమావేశానికి వచ్చే ప్రజలకు సమయానుకూలంగా మంచినీటి సౌకర్యం భోజన వసతి కల్పించాలని అలాగే వీవీఐపీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఫోటో కాల్ సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ డిపార్ట్మెంట్ తరఫున సమావేశం జరిగే చోట మరియు దేవస్థానం పరిసరాల లో రెండు అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని అలాగే డాక్టర్లను కూడా అందుబాటులో ఉండేలా చూడాలని ఫైర్ స్టేషన్ కి సంబంధించిన వాహనాలు దేవస్థానం మరియు పబ్లిక్ మీటింగ్ జరిగే మణుగూరు మార్కెట్ యార్డులలో అందుబాటులో ఉంచాలని అలాగే ప్రజలకు వివిధ టాయిలెట్స్ పరంగా ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వివిఐపీలు బసచేసే గెస్ట్ హౌస్లలో నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో కే దామోదర్ రావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు , ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్ వైద్యశాఖ ప్రోగ్రామ్ అధికారి రవిబాబు , మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నిషేధిత మందులు అమ్మే మెడికల్ షాపులపై కఠిన చర్యలు

దుర్గ భవాని మెడికల్ షాప్ ఓనర్ పై త్వరలో చర్యలు

డ్రగ్ ఇన్స్పెక్టర్ జి సురేందర్

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 09: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మఠంపల్లి మండలం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మంగతో కలిసి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జి సురేందర్,కోదాడ ఎక్సైంజ్ ఎస్సై గోవర్ధన్ పత్రిక విదేకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ న్యూ దుర్గ భవాని మెడికల్ షాప్ ఓనర్ రవీందర్ నాయక్ తన మెడికల్ షాపులో మత్తు కలిగించే నిషేధిత హాబిట్ ఫానింగ్ మందులు అతను షాపు పేరుని కొని అమ్ముతున్నాడు అన్న సమాచారం మేరకు మొట్టమొదటగా షాపును తనిఖీ చేయడం జరిగిందని ఆ మందులకు సంబంధించిన ఎటువంటి బిల్లులు దొరకకుండా చేయడం జరిగిందని సంబంధిత అధికారి ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ కోదాడ వారు మేము కలసి దుర్గ భవాని షాప్ ఓనర్ రవీందర్ నాయక్ ఇంటికి వెళ్లి ఇంటిలో మొత్తం తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలు లేకుండా నిలువ చేసిన మందులు దొరకడం జరిగిందని వాటిని వెంటనే సీజ్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టడం జరిగిందని తర్వాత పూర్తి ఎంక్వయిరీ చేసి అతనిపై చర్యలు తీసుకుంటామని అదే విధంగా లైసెన్సు లేకుండా మందులు నిల్వ చేసినందుకు చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని ముందుగా అతను నోటీసులు ఇచ్చిన తర్వాతనే యాక్షన్ తీసుకుంటున్నామని వాస్తవంగా బీఫార్మసీ లేదా ఎంఫార్మెన్స్ చేసిన వారు మాత్రమే మెడికల్ షాపులు నిర్వహించటానికి పూర్తి అథారిటీ ఉంటుందని ఆ విధంగా లేనియెడల అట్టివారిపై చర్యలు తీసుకుంటామని ఇవన్నీ చేస్తూ ఉండగా ఈమధ్య తెలిసిన విషయం మరొకటి ఏమిటంటే మెడికల్ షాపు సర్టిఫికెట్ ఒకరి పేరు ఉంటే నిర్వహణ వేరే ఒకరు చేస్తున్నారని అతి త్వరలో అట్టి షాపులపై ఎంక్వయిరీ చేసి వారిపై కూడా కేసు నమోదు చేస్తామని అదేవిధంగా ప్రతి నెల మండల పరిధిలో ఉన్న మెడికల్ షాపులను విధిగా తనిఖీలు చేయడం జరుగుతుందని ఏమైనా ఇటువంటి సంఘటన జరిగితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోదాడ ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ నల్లగొండ వారి ఆదేశాల ప్రకారం జిహెచ్ఓ కోదాడ టీం గత వారం పది రోజుల నుండి గంజాయి విక్రయిస్తున్నారని సమాచారంతో కొంతమందిని విచారించగా అందులో మత్తు సిరప్ తీసుకుంటున్నారన్న సమాచారం తెలుపగా అట్టి విషయాన్ని కోదాడలో ఆరా తీయగా మఠంపల్లి లోని దుర్గ భవాని మెడికల్ షాప్ ఓనర్ రవీందర్ కొనుగోలు చేస్తున్నాడని సమాచారం మేరకు అతని ఇంటిలో తనిఖీ చేయగా 80 బాటిల్లు 150 టాబ్లెట్స్ దొరికినవని ఇతని ద్వారా తెలుసుకున్న విషయం ఏమిటంటే రెండు ఏజెన్సీలు కోదాడలో ఒకటి శ్రీ సాయి దుర్గ ఫార్మా మెడికల్ 2 శ్రీ వెంకట సాయి సర్జికల్ మెడికల్ అనువారు ఇద్దరు ఈ తతంగం నడిపిస్తునారని వారిని కూడా పరిగణలోనికి తీసుకోవడం జరిగిందని మరల ఇక్కడ గాని ఈ పరిసర ప్రాంతాలలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు మరల పునరావృతం అయితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మఠంపల్లి తాసిల్దార్ మంగ మాట్లాడుతూ మెడికల్ షాప్ ఓనర్లు ప్రజలకు ఉపయోగపడే మందులు అమ్మాలే తప్ప వారిని చెడు మార్గంలో ప్రవేశించేలా ఈ దుశ్చర్యక పాల్పడటం మంచిది కాదని అదే విధంగా యువత పెడదారిన వెళ్లకుండా సరిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అలాగే మెడికల్ షాప్ ఓనర్లు రోగులను బాగు చేసే మందులు ఇవ్వాలే తప్ప వారికి నష్టం కలిగించే జీవితాలు నాశనం అయ్యే డ్రగ్స్ కలిగిన మందులు ఇవ్వడం చట్టపరమైన నేరం అన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ- యం యల్ ఎ బాలినేని శ్రీనివాసరెడ్డి

సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)తేది 09-03-2024

రాష్ట్రములో పేదలందరికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగనన్నాకె సాధ్యం అనిబాలినేని శ్రీనివాసులురెడ్డి అన్నారు ఈ రోజు ఒంగోలు నగరం లోని కేశవరాజు కుంట లోపేదలకు ఇళ్ల పట్టా లు పంపిణీ చేసారు ఈ సందర్భంగా అయన మాట్లాడు రాష్ట్రము అభివృద్ధి చెండాలంటే వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుంది అని అన్నారు.ఒంగోలు లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరుగుతుంది అని అయన అన్నారు. సీఎం జగన్ ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలు అందజేశారు అని అన్నారు ఈ కార్యక్రమం లో బాలినేని ప్రణీత్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు